# ఓటమి భయంతోనే దాడులు

- కయ్యానికి కాలు దువ్వుతున్న కాంగ్రెస్ నాయకులు
- బట్ట కాల్చి మీదేసే యత్నాలు
- అధికారులకు తప్పుడు ఫిర్యాదులు
- తనిఖీల్లో ఏం లేకపోవడంతో బీఆర్ఎస్ నాయకులతో గొడవలు
- రెచ్చగొట్టి చిచ్చుపెట్టే కుట్రలకు తెర
- ఇరు పార్టీల నాయకులకు కౌన్సెలింగ్ ఇచ్చిన డీఎస్పీ

ములుగు, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ములుగులో బీఆర్ఎస్ నాయకులను రెచ్చగొట్టాలని చూస్తున్నారు. చిచ్చులు పెట్టి కుట్రలకు తెర లేపుతూ కయ్యానికి కాలు దువ్వుతున్నారు. నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తున్నారు. ఎన్నికల అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ తమ ముందే తనిఖీలు నిర్వహించాలని అధికారులపై జులుం ప్రదర్శిస్తున్నారు. దుబ్బాక నియోజకవర్గంలో అక్కడి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకుడు కత్తితో పొడిచిన సంఘటన మరువక ముందే ములుగులో ఆ పార్టీ నాయకులు రౌడీయిజాన్ని ప్రదర్శిస్తూ దాడులు చేసేందుకు ఒడిగడుతున్నారు. ఇందు ఉదాహరణ శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ ఎన్నికల సామగ్రి గోదాంపై అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారు. అధికారులు అక్కడికి చేరుకొని బీఆర్ఎస్ నాయకులతో గోదాం తాళాలు తీయించే ప్రయత్నాలు చేస్తుండగా అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ నేతలు తాళం పగులగొట్టేందుకు పూనుకున్నారు. గోదాంలో అధికారులు తనిఖీ చేస్తుండగా వారి విధులకు ఆటంకం కలిగిస్తూ తామ ముందే తనిఖీలు చేయాలని వారితో గొడవకు దిగారు. వారి ముందే గోదాంను పరిశీలించగా ఫిర్యాదులో పేర్కొన్న స్పోర్ట్స్ కిట్లు, నగదు లేవని, కేవలం ఎన్నికలకు సంబంధించిన పార్టీ సామగ్రి మాత్రమే ఉందని తేలింది. దీంతో ఎటూపాలుపోక బీఆర్ఎస్ నాయకులతో ఘర్షణకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి సర్దిచెప్పే ప్రయత్నం చేయగా వారిపై కూడా జులుం ప్రదర్శించారు. దీంతో పోలీసులు లాఠీలకు పని చెప్పాల్సి ఉంటుందని కాంగ్రెస్ నాయకులకు తేల్చి చెప్పడంతో వెనుదిరిగారు.

**ఇరు పార్టీల నాయకులకు కౌన్సెలింగ్ ఇచ్చిన డీఎస్పీ**

శుక్రవారం రాత్రి జరిగి గొడవను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ఇరు పార్టీల నాయకులను శనివారం ఉదయం ములుగు పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. డీఎస్పీ రవీందర్ ఎన్నికల కోడ్ ప్రవర్తన నియమావళిని వివరిస్తుండగా కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై కేసు పెట్టాలని డిమాండ్ చేసినట్లు తెలిసింది. దీంతో బీఆర్ఎస్ నాయకులు తాము చేసిన తప్పు ఏమిటని, అధికారులకు వచ్చిన ఫిర్యాదు మేరకు గోదాం తెరిచేందుకు అక్కడికి చేరుకొని తాళం తీస్తున్న క్రమంలో కావాలని తమ గోదాం తాళం పగలగొట్టే యత్నానికి పాల్పడటం ఏంటని అన్నట్లు తెలిసింది. అధికారులు పిలిచినందునే వచ్చామని కాంగ్రెస్ నాయకులతో గొడవపడేందుకు కాదన్నారు. అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేసి నానా హంగామా చేస్తున్నారని, ఇవన్నీ పరిశీలించి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డీఎస్పీని కోరినట్లు తెలిసింది. దీంతో డీఎస్పీ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తప్పు చేసిన వారిని నిర్ధారించి కేసు నమోదు చేస్తామని తెలిపినట్లు సమాచారం. మొత్తానికి ములుగు నియోజకవర్గంలో సీతక్క ఓటమిని చవి చూడక తప్పదనే చేదు నిజాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌పై, నాయకులపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.



స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితుడిని చూపుతున్న పోలీసులు

## 3.75లక్షల విలువైన గంజాయి స్వాధీనం

చెన్నారావుపేట, నవంబర్ 4 : ఆంధ్రప్రదేశ్ పలాస నుంచి వరంగల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో అమ్మడానికి తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. శనివారం నెక్కొండ-నర్సంపేట ప్రధాన రహదారిలో అమీన్‌పేట వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంబడించి పట్టుకున్నారు. అతడి వద్ద 15 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ సుమారు 3.75లక్షలు ఉంటుందని తెలిపారు. మహారాష్ట్రకు చెందిన నిందితుడు సచిన్ సుభాష్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ హతీరాం తెలిపారు. కాగా, నిందితుడిని పట్టుకున్న సీఐ, ఎస్సై తోట మహేందర్, సిబ్బందిని నర్సంపేట ఏసీపీ తిరుమల్ అభినందించారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



రవి(ఫైల్)

ఖిలావరంగల్, నవంబర్ 4 : మనోవేదనకు తోడు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ జీఆర్పీ సీఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాదం రవి (42) భార్య రమ నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుంచి మానసిక వేదన అనుభవిస్తున్నాడు. దీనికి తోడు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో జీవితంపై విరక్తి చెంది గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. వరంగల్ రైల్వే అధికారుల ఫిర్యాదు మేరకు మృతదేహానికి ఎంజీఎం దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : సీపీ

ఖానాపురం, నవంబర్ 4 : వాహనాలను తనిఖీ చేసే సమయాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. శనివారం మంగళవారిపేట శివారులోని చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేశారు. బుధరావుపేట పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పోలీసులు చేపడుతున్న వాహనాల తనిఖీ తీరును పరిశీలించారు. పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఏసీపీ తిరుమల్, సీఐ కిషన్, ఎస్సై మాధవ్‌గౌడ్ ఉన్నారు.

## కాకతీయ మెడికల్ కళాశాలకు ఎడ్యుకేషన్ టెక్నాలజీ రీజినల్ సెంటర్

- మరింత మెరుగుపడనున్న వైద్య విద్యా ప్రమాణాలు
- కేఎంసీలో త్వరలోనే అందుబాటులోకి రానున్న సేవలు




వరంగల్‌చౌరస్తా, నవంబర్ 4: హెల్త్ హబ్‌గా మారుతున్న వరంగల్‌లోకి మరో కలికితురాయి చేరనుంది. కాకతీయ మెడికల్ కళాశాలకు అరుదైన ఘనత దక్కనుంది. రాష్ట్రంలో మూడో మెడికల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ రీజినల్ సెంటర్ కేఎంసీలో ఏర్పాటు చేయనున్నారు. వైద్య విద్యా ప్రమాణాల పెంపు కోసం నేషనల్ మెడికల్ కమిషన్ మెడికల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ రీజినల్ సెంటర్‌ను కేఎంసీలో ఏర్పాటు చేయనుంది. ఇటీవల నేషనల్ మెడికల్ కమిషన్ ప్రతినిధుల బృందం నిర్వహించిన ఆన్ సైట్ తనిఖీల్లో 2017లో ఏర్పాటు చేసిన మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ పనితీరు, మౌలిక వసతులను పరిశీలించిన బృందం సభ్యులు.. ప్రాంతీయ వైద్య విద్యా సాంకేతిక కేంద్రాన్ని (మెడికల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ రీజనల్ సెంటర్) కేఎంసీలో ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపింది. సేవలను ప్రారంభించిన అనంతరం ఆరు నెలల పాటు పనితీరును పరిశీలించిన తదుపరి పూర్తిస్థాయి సేవల కొనసాగింపుకు అనుమతిస్తారు. దీనికి సంబంధించి విభాగానికి కేటాయించిన భవన వివరాలతోపాటు మూడేళ్ల కాలపరిమితితో నియామకమయ్యే కన్వీనర్, కో-కన్వీనర్ల పూర్తిస్థాయి సమాచారాన్ని ఈ నెల 8వ తేదీలోగా అందించాలని కమిషన్ కోరినట్లు కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ తెలిపారు. వివరాలను పరిశీలించిన తదుపరి రీజినల్ సెంటర్ పరిధులను ఏర్పాటు చేసి, అందులోని కళాశాలలను ఈ కేంద్రానికి అనుసంధానం చేస్తారని పేర్కొన్నారు. ఈ రీజినల్ సెంటర్ ద్వారా వైద్య విద్యా బోధన చేస్తున్న అధ్యాపకులు ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో వస్తున్న మార్పులు, ఆధునిక సాంకేతికను ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. తద్వారా విద్యాభ్యాస సమయంలోనే వైద్య విద్యార్థులు నూతన శాస్త్ర, సాంకేతికను అందిపుచ్చుకునే వీలు కలుగుతుందన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని 2017లో ఏర్పాటు చేసిన మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ పనితీరు మూలంగా ఈ కేంద్రం అందుబాటులోకి రానుందన్నారు. గతంలో వైద్య బోధన చేసే సిబ్బంది హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కళాశాలలో ప్రత్యేక శిక్షణ తరగతుల్లో పాల్గొని, విద్యార్థులకు నూతన సాంకేతికతను వివరించేవారన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుతో భవిష్యత్‌లో కేఎంసీ ఉన్నతస్థానంలో నిలిచేందుకు ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు. నేషనల్ మెడికల్ కమిషన్ కోరిన వివరాలను త్వరలో వారికి అందించి, తాత్కాలిక అనుమతులు పొందడంతోపాటు రానున్న ఆరు నెలల కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి శాశ్వత అనుమతులు పొందేందుకు కృషి చేస్తామని కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**మెడనొప్పి వేధిస్తుందా..**



★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214. NTW-315042

**WANTED**




★Receptionist & Pre primary teachers in School, Requirements: Female, Fluent English, Any Degree/ B.Tech, Salary: 5000/- to 8000/-, # Opp. Rio Water Plant, Gopalpur, HNK. 8309245271. NTW-321569

★హన్మకొండలోని ప్రముఖ లోన్స్ ఆఫీసు నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/-, సంప్రదించండి సెల్: 9440805391. NTW-321463

★Multiple Jobs for Females with Fluency in English, Hindi, Telugu, Proven Computer Skills, Executive Assistant/ Web Designer/ Digital Marketer/ Telecallers. Call RK. 630-007-1947. NTW-00

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600. NT-320535

★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999. NT-320244

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**




★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315036

**CHANGE OF NAME**

I, **NAYEEM AJMERI** (New Name), previously called **NAYEED AJMERI** (Old Name), and residing at H.No. 6-6-34, Raipura, Hanamkonda Mandal, Hanumakonda Dist.-506001, Telangana State, India, and solemnly declare.

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438. NT-320354

**PLOT FOR SALE**

★దీపావళి ఆఫర్: DTCP లేఅవుట్ ఆలేరు. 9 లక్షల విలువ గల ప్లాట్ 6లక్షలకే అంతే కాకుండా మీ 6లక్షలు తిరిగి పొందే అవకాశం. సంప్ర|| సెల్: 7382143246/8309782092 NTK-316678

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565